క్లుప్తంగా

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి



శింగనమలలో కవాతు చేస్తున్న ఎస్‌ఐ చంద్రశేఖర్, పోలీసులు

శింగనమల: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని ఎస్‌ఐ చంద్రశేఖర్ సూచించారు. ఆదివారం మండలంలోని శింగనమల, గోవిందరాయుని పేట, గ్రామాల్లో పోలీసులు కవాతు నిర్వహించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ చితంబరం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతుల మహోత్సవం



జ్యోతులు ఊరేగిస్తున్న తొగట వీర క్షత్రియులు

పెద్దపప్పూరు: మండలంలోని వరదాయపల్లిలో ఆదివారం తెల్లవారుజామున తొగట వీర క్షత్రియులు ఇలవేల్పుచౌడేశ్వరీదేవి జ్యోతుల మహోత్సవాన్ని గ్రామపెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బెల్లం, బియ్యం పిండి, నెయ్యితో తయారు చేసిన జ్యోతులు నెత్తిన పెట్టికుని ఊరేగించారు. గ్రామస్తులతోపాటు పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి



ప్రచారం చేస్తున్న కేతిరెడ్డి మౌనామృతారెడ్డి

తాడిపత్రి టౌన్: ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మరోసారి కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే కోడలు మౌనామృతారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు అభిరామ్‌రెడ్డి కోరారు. మండలంలోని గన్నెవారిపల్లి కాలనీలో ఆదివారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. పేదలకు సంక్షేమ అందాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీని అధికారంలోకి రావాలన్నారు. సీఎం జగన్‌తోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రమణమ్మ, నాయకులు కేతిరెడ్డి రఘునాథ్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, రవి, ప్రణయ్‌రెడ్డి, చింబిలి బాజ్జి, ప్రభాకర్‌రెడ్డి , శ్రీరాములు, సుదర్శన్, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అబాకస్ పోటీల్లో విజేత



విద్యార్థిని హేమశ్రీని అభినందిస్తున్న దృశ్యం

యాడికి: హైదరాబాద్‌లోని విశ్వం ఎడుకేషన్ సంస్థవారు ఆదివారం నిర్వహించిన జాతీయ స్థాయి అబాకస్ పోటీల్లో యాడికి వాగ్దేవి పాఠశాలకు చెందిన బి.హేమశ్రీ అనే విద్యార్థిని విజేతగా నిలిచిందని కరస్పాండెంట్ రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ స్టార్ జూనియర్ లెవల్–2 విభాగంలో వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా బి.హేమశ్రీ జాతీయస్థాయిలో విజేతగా నిలిచి రూ.5 వేల నగదుతో పాటు ప్రశంసా పత్రం అందుకుందన్నారు. హేమశ్రీని, పాఠశాలకు జాతీయస్థాయిలో ర్యాంకు రావడానికి కృషి చేసిన ఉపాధ్యాయురాలు రాధను కరస్పాండెంట్‌తోపాటు ఉపాధ్యాయులు అభినందించారు.

నేడు వీరాంజనేయులు పర్యటన

నార్పల: శింగనమల నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఎం.వీరాంజనేయులు సోమవారం మండలంలోని బొమ్మకుంటపల్లి, బి.పప్పూరు, మంగపట్నం, సోదనపల్లి, గుంజేపల్లి, నలపరెడ్డిపల్లి గ్రామాలకు రానున్నట్లు రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్, పార్టీ మండల కన్వీనర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆయనతో పాటు అనంతపురం ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకరనారాయణ, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి హాజరవుతారన్నారు. ఉదయం 7:30 నుంచి బొమ్మకుంటపల్లిలో ఎన్నికల ప్రచారం ప్రారంభమవుతుందన్నారు. అనంతరం అభ్యర్థి వీరాంజనేయులు బి.పప్పూరులో పల్లెనిద్ర చేస్తారన్నారు. నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమం జయప్రదం చేయాలన్నారు.



అభిమానులు, కార్యకర్తలు, నాయకులకు నమస్కరిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



బస్సులో ఉన్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని చూసి 'జై జగన్' అంటూ నినాదాలు చేస్తున్న అభిమానులు

మళ్లీ జగనే సీఎం

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం అవుతారని అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అన్నారు. తాడిపత్రిలో ఆదివారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచార సభకు జనం పోటెత్తారు. నియోజకవర్గంలోని తాడిపత్రి, యాడికి, పెద్దపప్పూరు, పెద్దవడుగూరుతో పాటు సమీప మండలాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగాన్ని ప్రజలు ఆసక్తిగా విన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని మరోసారి అధికారంలోకి తీసుకురావాలని జగన్ కోరగా జనం చప్పట్లు కొట్టి మరీ మద్దతు తెలిపారు.

తాడిపత్రి:



ఫ్యాన్ గుర్తు చూపుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



కారుపై నుంచి అభివాదం చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి



సీఎం జగన్ రోడ్ షోకు భారీగా హాజరైన జనం



సీఎం జగన్‌ను చూసేందుకు మిద్దెలెక్కిన అభిమానులు

టీడీపీకి ఓటు సంక్షేమానికి చేటు



ప్రచార రథంపై నుంచి ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు



ప్రచారానికి హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

- అమలు చేయగలిగిన పథకాలతోనే జగన్ మేనిఫెస్టో
- ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

బుక్కరాయసముద్రం: టీడీపీకి ఓటు వేస్తే పేదల సంక్షేమానికి ఆటంకం కలగడంతో పాటు రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతుందని శింగనమల నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు అన్నారు. ఆదివారం మండలంలోని రెడ్డిపల్లి, నీలారెడ్డిపల్లి, కొర్రపాడు, చెన్నంపల్లిలో ఏపీ ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డితో కలసి ఆయన 'మన ఊరికి మన వీరా' కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెడ్డిపల్లిలో ఉదయం 7.30 గంటలకు ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు ప్రచారం ప్రారంభించారు. ఆయా గ్రామాల్లోకి ఎమ్మెల్యే అభ్యర్థికి ఘన స్వాగతం పలికారు.

టీడీపీకి ఓటు వేస్తే సంక్షేమానికి తూట్లు

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చంద్రబాబు ఒంటరిగా ఎదుర్కోలేక కూటమిగా బరిలో దిగుతున్నాడన్నారు. గత చంద్రబాబు పాలనలో తప్పుడు వాగ్దానాలు, మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేశారన్నారు. టీడీపీకి ఓటు వేస్తే జగనన్న చేపడుతున్న సంక్షేమం దూరమవుతుందన్నారు. ప్రజలు ఆలోచించి సంక్షేమ పాలన కోసం మరోసారి జగనన్నను సీఎం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల కాలంలో సంక్షేమ పథకాలతో చరిత్రలో నిలిచిపోయే పాలన అదించారన్నారు. జగనన్న చేపట్టిన పథకాల వల్లే రాష్ట్రంలో మళ్లీ అధికారం చేపట్టబోతున్నామన్నారు. కులమతాలు, పార్టీలకు అతీతంగా ఇంటింటికీ జగనన్న పథకాలు అందాయన్నారు. చంద్రబాబు హయాంలో ప్రజలకు గుర్తులండి పోయే ఒక్క పథకమైనా ప్రవేశ పెట్టారా అని ప్రశ్నించారు.

జగనన్న అమలు చేయగలిగే పథకాలే 'మేనిఫెస్టో'

రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేయగలిగే పథకాలనే మేనిఫెస్టోలో పొందుపరిచారని వీరాంజనేయులు అన్నారు. పాదయాత్రలో ప్రజల కష్టాలను కళ్లారా చూసి ఆయన.. అందుకు అనుగుణంగా నవరత్నాల పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 90 శాతం పథకాలను అమలు చేశారన్నారు. చంద్రబాబు 600 పథకాలు మేనిఫెస్టోలో పెట్టి, వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అలాగే జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భాస్కర్, పార్టీ మండల కన్వీనర్ అంకే నరేష్, సొసైటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆలూరి రమణారెడ్డి, గువ్వల రాజశేఖర్‌రెడ్డి, కొర్రపాడు రాధా మనోహర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, రామక్రిష్ణారెడ్డి, రమేష్‌రెడ్డి, సాకే నారాయణస్వామి, రామచంద్రారెడ్డి, పూల నారాయణస్వామి, చికెన్ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

10 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిటౌన్: మండలంలోని ఇగుడూరు గ్రామంలో 10 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. గ్రామానికి చెందిన గంగరాజు, గోపాల్ ఆధ్వర్యంలో ఈశ్వరయ్య, నాగేంద్ర, వెంకటరాముడు, పెద్దిరాజు, నాగరాజు, ఓబులేసు, సుంకన్న కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదివారం ఆ గ్రామానికి వెళ్లి కండువాలు కప్పి వారిని వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకా, ఎమ్మెల్యే పెద్దారెడ్డి చేపట్టిన అభివృధి పనులకు ఆకర్షితులమై వైఎస్సార్‌సీపీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు వెంకటరెడ్డిపల్లి పుల్లారెడ్డి, నరసింహారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ పల్లెనాగేశ్వరెడ్డి, సర్పంచ్ హనుమంతరెడ్డి, విజయ్‌కాంత్‌రెడ్డి, బాలరాజు, రాజు, చాకలనాగేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్‌లో అగ్ని ప్రమాదం

గుత్తి: పట్టణంలోని 220 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆదివారం రాత్రి విద్యుత్ ప్రమాదం సంభవించింది. సబ్ స్టేషన్లోని ఓ ట్రాన్స్‌ఫార్మర్ అధిక ఉష్ణోగ్రత వల్ల బ్లాస్ట్ అయింది. దీంతో మంటల చెలరేగాయి. విద్యుత్ సిబ్బంది, స్థానికులు ప్రయత్నించి మంటలు ఆర్పారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ బ్లాస్ట్ కావడంతో గుత్తితో పాటు గుంతకల్లు ఉరవకొండ, పత్తికొండ, ఆదోని పట్టణాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడానికి అధికారులు, సిబ్బంది ప్రయత్నిస్తున్నారు.



సబ్‌స్టేషన్లో అగ్ని ప్రమాద దృశ్యం

దారులన్నీ తాడిపత్రి వైపే..



పెద్దపప్పూరు నుంచి వాహనాల్లో తరలివెళ్తున్న వైఎస్సార్‌సీపీ అభిమానులు



పెద్దవడుగూరు నుంచి సీఎం బహిరంగ సభకు బయలుదేరిన వైఎస్సార్‌సీపీ అభిమానులు



ముచ్చుకోట నుంచి బైక్ ర్యాలీగా తాడిపత్రికి వెళ్తున్న యువకులు

- సీఎం సభకు తరలిన ప్రజలు
- హోరెత్తిన 'జై జగన్' నినాదాలు

యాడికి: తాడిపత్రిలో ఆదివారం జరిగిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బహిరంగ సభకు మండలంలోని 14 పంచాయతీల నుంచి 100 వాహనాలు, ఆటోలు, ద్విచక్రవాహనాల్లో 4,000 మంది నాయకులు కార్యకర్తలు, ప్రజలు తరలి వెళ్లారు. మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ నాయకుడు బొంబాయి రమేష్ నాయుడు, యాడికి ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకులు బాలా రమేష్‌బాబు ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు సీఎం బహిరంగ సభకు తరలివెళ్లారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు: తాడిపత్రి పట్టణంలో ఆదివారం నిర్వహించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బహిరంగ సభకు మండలంలోని 20 పంచాయతీల నుంచి 80 వాహనాలతో పాటు, ద్విచక్రవాహనాల్లో యువకులు బైక్ ర్యాలీగా భారీ సంఖ్యలో తరలివెళ్లారు. 2019లో ప్రతిపక్షనాయకుడి హోదాలో తొలిసారిగా జగనన్న తాడిపత్రికి వచ్చి ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో రెండోసారి తాడిపత్రికి సీఎం హోదాలో రావడంతో అభిమానులు, కార్యకర్తలు పెద్దఎత్తున బహిరంగసభకు వెళ్లారు.

పెద్దవడుగూరు: మండలంలోని 25 పంచాయతీల నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు వందలాది ద్విచక్రవాహనాల్లో ఆదివారం తాడిపత్రి పట్టణంలో జరిగిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బహిరంగసభకు భారీగా తరలివెళ్లారు. జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవాలన్న అభిమానంతో యువత ఉత్సాహంగా బైక్‌ర్యాలీగా వెళ్లింది. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





యాడికి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో సీఎం బహిరంగ సభకు బయలుదేరిన నాయకులు, దైవాలమడుగు నుంచి..

'కోటంక'లో ప్రత్యేక పూజలు



అలంకరణలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి



పూజలందుకుంటున్న శ్రీవల్లి, దేవసేన

గార్లదిన్నె: మండలంలోని కోటంక కొండల్లో వెలసిన గుంటి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ప్రధాన అర్చకుడు రామాచార్యులు అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.